TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 301 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.27.05.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచండి..



హైదరాబాద్ అమృత్ తెలంగాణ: వర్షాల సీజన్ ప్రారంభమవుతుండటంతో రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) కోరింది. రామోజీ ఫిలిం సిటీ పరిధిలోని 700 మంది పేదలకు ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసింది. కనీస వేతనాల పెంపులో లోపాలున్నాయనీ, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హై స్కిల్డ్ కార్మికులకు ప్రయోజనం కలిగేలా, డీఏ విషయంలో న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేసింది. సామినేని రామారావు హత్య కేసులో నిందితులను శిక్ష?ంచే విషయంలో జాప్యం జరుగుతున్నదనీ, సీఎం రేవంత్‌రెడ్డితో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు టి.జ్యోతి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌రావు, టి.సాగర్, నున్నా నాగేశ్వరరావు, పి.ప్రభాకర్, మల్లు లక్ష్మి, మధిర డివిజన్ కార్యదర్శి గోపాలరావు, సామినేని స్వరాజ్యం, తదితరులు భేటీ అయ్యారు.

సీఎం దృష్టికి పంటల కొనుగోళ్లతో పాటు పలు ప్రజా సమస్యలను తీసుకెళ్లారు. అనంతరం జాన్‌వెస్లీ మీడియాతో మాట్లాడి భేటీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఖమ్మం జిల్లా పాతర్లపాడు మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం) సీనియర్ నేత సామినేని రామారావును రాజకీయ కక్షతో కిరాతకంగా నరికి చంపి ఏడు నెలలు గడుస్తున్నా నిందితులను అరెస్ట్ చేయకపోవడం, పిటిషన్ ఇచ్చినా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని సీఎం దృష్టికి తీసుకెళ్లగా అధికారులతో చర్చించి సిట్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం దాదాపు 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రోడ్ల మీద ఉందనీ, మార్కెట్లలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, వర్షాలు వస్తే పంట దెబ్బతినే ప్రమాదం ఉందని తమ బృందం సీఎం దృష్టికి తీసుకెళ్లిందని చెప్పారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగతరం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని సీఎం వివరించారని తెలిపారు. ఇటీవల కార్మికుల కనీస వేతనాలకు సంబంధించి ప్రభుత్వం చేసిన సవరణలు కేవలం 'అన్‌స్కిల్డ్ వర్కర్లకు మాత్రమే కొంతవరకు ఉపయోగపడేలా ఉన్నాయని, సెమీ-స్కిల్డ్, స్కిల్డ్, హై-స్కిల్డ్ కార్మికులకు ప్రయోజనం చేకూరలేదని ఎత్తిచూపామన్నారు. కరువు భత్యం కూడా సరైన పద్ధతిలో లేదనీ, ఈ అసమానతలను పరిశీలించి సరిచేయాలని సీఎంను కోరగా వాటిని సరిచేయాలని అధికారులను సీఎం ఆదేశించారని చెప్పారు.

రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీని నెరవేర్చాలనీ, వెంటనే రాష్ట్ర అవతరణ దినోత్సవం వరకల్లా నోటిఫికేషన్లను జారీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశామన్నారు. ప్రాజెక్టులకు సేకరిస్తున్న అసైన్డ్ భూముల రైతులకు పట్టాభూముల వారితో సమానంగా పరిహారం ఇవ్వడం లేదని విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరామన్నారు. అసైన్డ్ భూములు ఎక్కువగా దళితులు, పేదల వద్దనే ఉన్నాయనీ, వారికి అన్యాయం చేయొద్దనీ, వారికి పట్టా భూములతో సమానంగా పరిహారం ఇవ్వాలని సీఎంకు విజ్ఞప్తి చేశామన్నారు. రామోజీ ఫిలిం సిటీ పరిధిలో పేదలకు 700 ఇళ్ళస్థలాల పట్టాలు వై.ఎస్. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇచ్చారనీ, ప్రస్తుతం ఫిలిం సిటీ యాజమాన్యం అక్కడ కాంపౌండ్ వాల్ కట్టి, సెక్యూరిటీని పెట్టి పేదలను ఇళ్లు కట్టుకోనివ్వడం లేదనే విషయాన్ని సీఎంకు వివరించామన్నారు.

దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ నెల రోజుల్లో అధికారులతో మాట్లాడి ఇండ్ల స్థలాలను పేదలు దక్కేలా తగిన చర్యలు తీసుకుంటామనీ, ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మూసీ నది పక్కన లేదా బఫర్ జోన్లలో ఉండే పేదల ఇండ్లను కూల్చివేసే చర్యలపై కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రభుత్వ పాఠశాలు, కళాశాలల్లో మౌలిక వసతులు, టీచర్స్, లెక్చరర్స్, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరామని చెప్పారు. ప్రయివేటు విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లా విస్తరిస్తూ ప్రజల నుంచి ఏటా రూ. 25,000 కోట్లకు పైగా దోచుకుంటున్నాయని సీఎం ఎదుట ప్రస్తావించామన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో వైద్య సేవలను మెరుగుపరచాలని విన్నవించామన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలంటూ సీఎంను కోరగా... ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సమస్యలన్నింటినీ పరిశీలించి, అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి తమకు హామీ ఇచ్చారని జాన్‌వెస్లీ తెలిపారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఉద్యమాలు, పోరాటాలు కొనసాగిస్తామని ప్రకటించారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్ ఇంటి వద్ద మోహరించిన తెలంగాణ పోలీసులు



హైదరాబాద్:అమృత్ తెలంగాణ:పవన్‌కల్యాణ్‌ను ఉద్దేశించి ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలపై ఏపీ పోలీసులు అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం.ఆంధ్రా పోలీసులు వచ్చి అరెస్ట్ చేస్తారన్న వార్తల నేపథ్యంలో నాగేశ్వర్ ఇంటి వద్ద తెలంగాణ పోలీసులను మోహరించారు. తెలంగాణ రాష్ట్రంలోఅరెస్ట్ చేయాలంటేఇక్కడిపోలీసులఅనుమతి ఉండాలనిలేకపోతేఅదిఅక్రమఅరెస్టుగాపరిగణించాల్సి వస్తుందని చెప్తున్న విశ్లేషకులుఅంటున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీసులుఅరెస్టుకుఅనుమతిఇస్తారా లేక అరెస్టును అడ్డుకుంటారా అనిరాజకీయవర్గాల్లోజోరుగాచర్చలు జరుగుతున్నాయి.

## ఢిల్లీ ట్రిప్పులు కాదు.. లారీల ట్రిప్పులు పంపించు



సిద్దిపేట.అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ ట్రిప్పులు మానుకొని.. కల్లాల్లో రైతుల ధాన్యం తరలింపునకు లారీ ట్రిప్పులు పంపించాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుమారు 45 రోజులుగా ధాన్యం కల్లాల్లోనే ఉంటోందని, అడుగు భాగంలో చెదలు వస్తోందని చెప్పారు. రోహిణి కార్తి వచ్చి నారు పోసే సమయం వచ్చినా ఇంకా కల్లాల్లో వడ్లు ఉండటం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, రోశయ్య పాలనలో కూడా రైతులు ఇంత ఇబ్బంది పడలేదన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేసే కంటే ఢిల్లీ వెళ్లి మంత్రులు, ఎమ్మెల్యేలు ధర్నా చేసి రైతు సమస్యను పరిష్కరించేలా చూడాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి రైతు సమస్యలపై నిరసన తెలిపి పంట కొనేలా చేశారని గుర్తుచేశారు.వరి కుప్పలపై పడిగాపులు కాసి ఇప్పటికే 10 నుంచి 12 మంది రైతులు ప్రాణం కోల్పోయినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిషన్ మోడ్ అని చెప్తున్నారు కానీ అది కమీషన్ మోడ్‌గా మారిందని విమర్శించారు. రైతు సమస్యలపై పోరాటం చేస్తే.. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కోటి 40 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తే.. నిన్నటి దాకా 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటామని చెప్పిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఇవాళ 70 లక్షల మెట్రిక్ టన్నులే కొంటామంటున్నారని అన్నారు.తన నియోజకవర్గంలో రైతుల నుంచి ఫోన్లు వస్తున్నాయని చెప్పారు. రైతులు మిట్టపల్లి, నంగనూరు, చిన్నకోడూరులో రాస్తారోకోలు చేస్తున్నా ఈ ప్రభుత్వానికి కనికరం లేద న్నారు. వెంటనే మక్కలు, సన్ ఫ్లవర్, జొన్నలు అమ్మిన రైతులకు ఆ డబ్బులు ఖాతాల్లో జమ చేయాలన్నారు. రెండు, మూడ్రోజుల్లో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, తరుగు లేకుండా కొనాలని, లారీలు, గన్నీ బ్యాగులు పంపాలని.. లేదంటే రైతులను వెంటబెట్టుకుని వెళ్లి కలెక్టరేట్‌ను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సుడా చైర్మెన్ రవీందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజానర్సు, సర్పంచ్ నాగుల స్రవంతి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

అన్నదాతల సమస్యలు పట్టవా ఆర్డీఓ గారు?

సిద్దిపేట ఆర్డీవో సదానందంకు ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫోన్ చేసి.. అన్నదాతల సమస్యల గురించి మాట్లాడారు. ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసినప్పటికీ స్పందించడం లేదని..

రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆర్డీవోకు సూచించారు. నంగునూరు, చిన్నకోడూరు, నారాయణరావుపేట, సిద్దిపేటఅర్బన్, సిద్దిపేటరూరల్ మండలాలకు సంబంధించి దాదాపు 18 గ్రామాల రైతులు తనకు ఫోన్ చేసి బాధపడ్డారని ఆర్డీవోకు చెప్పారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## పంటల మార్పిడి తప్పనిసరి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి తప్పనిసరి అని రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి నొక్కి చెప్పారు. రైతులు మూసే పద్ధతిలో ఒకే పంటలను సాగు చేయడం, ఉద్యాన పంటలు, చిరుధాన్యాల సాగు తగ్గడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయంలో రాష్ట్రంలో పంటల మార్పిడి విధానం, భవిష్యత్ వ్యవసాయ ప్రణాళికలు, రైతుల ఆదాయాభివృద్ధికి సంబంధించిన తుది నివేదిక రూపొందించే అంశంపై వివిధ రంగాల నిపుణులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగవుతున్న పంటల విధానం, నీటి లభ్యత, భూసార పరిస్థితులు, మార్కెట్ డిమాండ్, రైతుల ఆర్థిక స్థితి తదితర అంశాలను సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా పంటల మార్పిడి ద్వారా రైతుల ఆదాయం పెంపు, నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, భూసార పరిరక్షణ, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ విధానాలను రూపొందించడం వంటి అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఉద్యాన పంటల విస్తరణ, మిల్లెట్లు, పప్పు దినుసుల సాగును ప్రోత్సహించడం, రైతులకు మార్కెట్ ఆధారిత పంటలపై అవగాహన కల్పించడం, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి విషయాలపై నిపుణులు పలు సూచనలు చేశారు. గ్రామీణ స్థాయిలో రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, సాగు ఖర్చులను తగ్గించే సాంకేతిక పద్ధతులను ప్రోత్సహించడం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ విధానాలను రూపకల్పన చేయడం అవసరమని అభిప్రాయపడ్డారు. సమావేశంలో వచ్చిన సూచనలు, సిఫారసులను సమగ్రంగా పరిశీలించి తుది నివేదికను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, కేవీఎన్ రెడ్డి, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మరికంటి భవానీ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ.. ఎక్కువ మంది రైతులు ప్రధాన పంటలైన వరి, పత్తి, మొక్క జొన్న వైపే వస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో పంటల మార్పిడి తప్పని సరి అని చెప్పారు. చిరుధాన్యాలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని దాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు అటు ఆవైపు మళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష?ులు జి. చిన్నారెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు అజేయ కల్లం, వి. నాగిరెడ్డి, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట్ రెడ్డి, రిటైర్డ్ అదనపు వ్యవసాయ సంచాలకులు నారాయణరావు, వ్యవసాయ విశ్వవిద్యాలయ మాజీ వైస్ చాన్సలర్ పి. రాఘవరెడ్డి, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బి. కృపాకర్ రెడ్డి హాజరై తమ విలువైన సూచనలు అందించారు.

## భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: భవన నిర్మాణ కార్మికులకు 60 ఏండ్ల తర్వాత నెలకు రూ.9వేల పెన్షన్ ఇవ్వాలని, ప్రయివేట్ ఏజెన్సీలను వెంటనే రద్దు చేయాలని టీయూసీఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని వీఎస్టీ పార్క్ నుండి లేబర్ కమిషనర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం లేబర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. హన్మేశ్, టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎల్. పద్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, ఉపాధ్యక్షులు కేఎస్ ప్రదీప్ , నల్లన్న, గోసు పుల్లయ్య, సహాయ కార్యదర్శులు రాజు, నర్సింహ కోశాధికారి ఆడెపు శంకర్, వెంకటేష్ తదితరులు మాట్లాడారు. సహజ మరణానికి 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ ఈ ప్రదర్శన, ధర్నాలో కార్మికులు తమ సమస్యలు, డిమాండ్లను గట్టిగా వినిపిస్తూ నినాదాలు చేశారు. భవన నిర్మాణ కార్మికుల హక్కులను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు 60 సంవత్సరాల తర్వాత కార్డు ఉపయోగపడటం లేదని చెప్పారు. కూలీ పనులు చేసి జీవితాంతం కష్టపడిన కార్మికులు వృద్ధాప్యంలో పని చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని, కనీస జీవన భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీమా పేరుతో ప్రయివేట్ ఏజెన్సీలను ప్రవేశపెట్టారని, రూ.10 లక్షల బీమా పేరుతో కార్మికుల నుండి లక్ష రూపాయలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఇదో రకమైన దోపిడీ విధానమని చెప్పారు. ప్రయివేట్ ఏజెన్సీలను వెంటనే రద్దు చేసి, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారానే అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సహజ మరణ పరిహారాన్ని ప్రస్తుతం ఉన్న రూ.2 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచాలని కోరారు.

# ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ వెంట వెంటనే పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




గోదాంలను పరిశీలిస్తున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ జిల్లా మే 26 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా, నిరంతరాయంగా పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం లక్ష్మణచందా మండలంలోని తిరుపల్లి గ్రామంలోని గోదామును కలెక్టర్ సందర్శించి, ట్రాక్టర్ల ద్వారా జరుగుతున్న వరి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వెంట వెంటనే పూర్తి చేయాలని సూచించారు. గోదాం మొత్తం నిల్వ సామర్థ్యం, ఇప్పటివరకు నిల్వ చేసిన ధాన్యం పరిమాణం, అన్లోడింగ్ కోసం వేచి ఉన్న ట్రాక్టర్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, ప్రస్తుతం పనిచేస్తున్న హమాలీల సంఖ్యపై ఆరా తీసి, అవసరమైతే మరింత మంది హమాలీలను నియమించి అన్లోడింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. హమాలీలకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహసీల్దార్ సరిత, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో 'పీఎం-అజయ్' పథకం కింద 6 గ్రామాలు ఎంపిక : జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పిఎం అజయ్ పథకం కింద జిల్లాలోని ఆరు గ్రామాలు ఎంపికయ్యని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో షెడ్యూల్డ్ కులాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన "ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన" పథకం అమలుపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం అజయ్ పథకం ముఖ్యంగా 40% కంటే ఎక్కువ ఎస్సీ జనాభా ఉన్న గ్రామాలలో పేదరిక నిర్మూలన, అదనపు ఉపాధి అవకాశాల కల్పన, మౌలిక వసతుల మెరుగుదల, నాణ్యమైన విద్యా సంస్థలలో వసతులు కల్పించి ఎస్సీ విద్యార్థుల అక్షరాస్యతను పెంచడమనితెలిపారు. అందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో 6 గ్రామ పంచాయతీలు ఎంపికయ్యాయని, వాటిలో

తాంసి మండలానికి చెందిన సావర్గావ్,

గుడిహత్నూర్ మండలానికి చెందిన కమలాపూర్,

ఇంద్రవెల్లి మండలానికి చెందిన హీరాపూర్,

గాదిగూడ మండలానికి చెందిన కొత్తపల్లి-జి,

తలమడుగు మండలానికి చెందిన లచంపూర్, కొత్తూర్ గ్రామాలు ఉన్నాయన్నారు.

ఎంపికైన ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 20 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఆయా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, కుటుంబాల అవసరాల సర్వే ఆధారంగా గ్రామ అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసి, ఆ వివరాలను పీఎం-అజయ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన అనంతరం పనులు ప్రారంభమై, నిధుల చెల్లింపులు జరుగుతాయని వివరించారు. సంబంధిత



గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, జిల్లా స్థాయి అధికారులతో కలిసి ఈ పిఎం అజయ్ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డీపీఓ రమేష్, డిఎల్పిఓ ఫణిందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్, జిల్లా పరిషత్ సీఈఓ రవి, ఆర్ అండ్ బీ ఈఈ నర్సయ్య, విద్యుత్ ఇతర శాఖల అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, ఎల్‌డీఎం ఉత్పల్ కుమార్, మండలాల ఎంపీడీఓలు, ఆయా గ్రామాల సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ మార్కెట్ యార్డ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా




అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ పంట కొనుగోళ్లతో పాటు గోదాంలకు తరలించే రవాణా ప్రకియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్‌కు వస్తున్న పంట దిగుబడులు, ప్రస్తుత కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సేవలపై ఆయన అక్కడి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. యార్డ్‌లో జరుగుతున్న వివిధ పనుల పురోగతిని స్వయంగా అడిగి తెలుసుకున్న కలెక్టర్, కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్కెట్ యార్డ్‌కు పంటను తీసుకువచ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. పంట కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, తూకాల్లో ఎలాంటి వ్యత్యాసాలు రాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, కొనుగోలు చేసిన పంటను సకాలంలో గిడ్డంగులకు తరలించేలా రవాణా చర్యలు వేగవంతం చేయాలని, రైతులకు చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో మండల ప్రత్యేక అధికారి రామారావు తహసీల్దార్ ఇమ్రాన్, పాక్స్ చైర్మన్ గా. శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ జె.జకు,స్థానిక మార్కెట్, రెవెన్యూ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో జొన్నల కొనుగోళ్లు వేగవంతం

## రైతులు ఆందోళన చెందవద్దు.. ప్రతి గింజను కొనుగోలు చేస్తాం: బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు పండించిన జొన్నల కొనుగోళ్లు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. ముందుగా రైతులు తమ సమీప కొనుగోలు కేంద్రాల్లో టోకెన్ తీసుకోవాలని, అనంతరం గన్ని బ్యాగులు తీసుకుని ధాన్యాన్ని 51 కిలోలకు నింపుకోవాలని సూచించారు. తర్వాత ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్ పక్కన ఉన్న వెయ్ బ్రిడ్జ్ వద్ద వాహనాన్ని తూకం చేయించుకుని తక్ చిట్ తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రక్రియలో డ్రైవర్ పేరు, లైసెన్స్ వివరాలు, వాహన నంబర్ సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. అక్కడి నుండి డాల్డా కంపెనీ గోడౌన్‌కు వెళ్లి ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలని, అనంతరం ఖాళీ వాహనాన్ని తిరిగి వెయ్ బ్రిడ్జ్ వద్ద బరువు చేయించుకోవాలని సూచించారు. చివరగా మార్కెట్ యార్డ్‌లో తక్ పట్టి తీసుకోవాలని తెలిపారు.రైతులకు ధాన్యం అమ్మకంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అడిగిన వెంటనే అన్ని అవకాశాలు కల్పిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా మరియు జిల్లా యంత్రాంగానికి రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులు ఎలాంటి




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆందోళన చెందవద్దని అన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే తనను నేరుగా సంప్రదించవచ్చని బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# బాల్య వివాహ రహిత తెలంగాణే ధ్యేయం: జిల్లా కలెక్టర్ రాజర్షిషా




సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్‌రాజర్షిషా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బాల్య వివాహ రహిత ఆదిలాబాదు జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మంగళవారం గుడిహత్నూర్ మండలం మన్నూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా వారోత్సవాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన వివిధ టోల్ ఫ్రీ నంబర్ల పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే జిల్లాలో బాల్య వివాహ రహితంగా నిలిచిన గ్రామ పంచాయతీలను అభినందిస్తూ వారికి ప్రత్యేక ప్రశంసా పత్రాలను అందజేశారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహ రహిత తెలంగాణ సాధనే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. చట్టప్రకారం వివాహానికి అమ్మాయిలకు కనీసం 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలని స్పష్టం చేశారు. బాల్య వివాహాలు అనేవి పిల్లలను చదువుకు దూరం చేయడమే కాకుండా, వారి శారీరక, మానసిక ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి బాలల బంగారు కలలను, వారి ఉజ్వల భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తాయని, అందుకే సమాజంలో బాల్య వివాహాలకు చెక్ పెట్టి ప్రతి ఒక్కరూ బాల్యాన్ని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు చేయడం చట్టరిత్యా పెద్ద నేరమని, ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. బాల్య వివాహం జరిపించినా, దానికి సహకరించి నిర్వహించినా, లేదా ఆ వివాహాన్ని ఏ రూపంలోనైనా ప్రోత్సహించినా సరే... చట్టప్రకారం వారికి 2 సంవత్సరాల కఠిన జైలు శిక్ష లేదా ఒక లక్ష రూపాయల జరిమానా, లేదా కొన్ని సందర్భాల్లో ఈ రెండు శిక్షలను కలిపి విధిస్తారని పేర్కొన్నారు. పిల్లల హక్కులను కాపాడటం, వారిని ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని గుర్తు చేశారు. జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే, వాటిని అరికట్టడానికి వెంటనే ప్రభుత్వ ఉచిత చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని, ప్రజలందరూ భాగస్వాములై బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, సర్పంచ్ పూనమ్ బోడ్కే, షూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డికి ఘన సన్మానం

## కాటన్ జిన్నింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కారం



మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి సన్మానిస్తున్న కాటన్ జిన్నింగ్ సంఘం సభ్యులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: ఆదిలాబాద్ కాటన్ జిన్నింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డిని మార్కెట్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆయనతో పాటు మార్కెట్ కమిటీ సభ్యుడు ఉష్కేమ్ గణేష్‌ను కూడా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ..రైతులకు మార్కెట్ యార్డ్‌లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్న శ్రీకాంత్ రెడ్డి సేవలను అభినందించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మార్కెట్ కమిటీ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాటన్ జిన్నింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతావార్ రాజకుమార్‌తో పాటు విలాస్, దినేష్ రెడ్డి, రాజేష్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# సస్పెండ్ చేసిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి.



జగిత్యాల అమృత్ తెలంగాణ మే 26: జగిత్యాలలో మొన్న కాంగ్రెస్ నాయకులు పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై ధర్నా చేస్తున్న సమయంలో ముందు వడ్లు కొనుగోలు చేయాలని చెప్పిన డ్రైవర్ అశోక్ ను సస్పెండ్ చేయగా అశోక్ విధుల్లోకి తీసుకోవాలని జగిత్యాల ఆర్ టి సి డిపో మేనేజర్ ను కలిసిన జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గారు మరియు జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు. డ్రైవర్ అశోక్ ను సస్పెండ్ చేయడం చాలా బాధాకరమని అతని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అన్నారు.డ్రైవర్ అశోక్ బిఆర్ఎస్ పార్టీ తరఫున అండగా ఉంటామని అన్నారు. అశోక్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు.

# ప్రతికులం వాడను గ్రామ పంచాయతీగా ప్రకటించాలి

వనపర్తి: అమృత్ తెలంగాణ మా వాడలో మా రాజ్యం లక్ష్య సాధనలో భాగంగా ఇండియా విప్లవ రథ సారధి, కులవర్గ పోరాటాల సిద్ధాంత కర్త, మలిదశ తెలంగాణ ఉద్యమ నిర్మాత, అస్థిత్వ ఉధ్యమాల సృష్టికర్త కామ్రేడ్ మారోజు వీరన్న 27వ వర్ధంతిని పురస్కరించుకోని.. అంబేద్కర్ చౌరస్తాలో సిపియుఎస్ఐ (డిబిఎస్ వి) ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్ట్ పార్టీ (దళిత బహుజన శ్రామిక విముక్తి) వనపర్తి జిల్లా కమిటీ ఆద్వర్యంలో మారోజు వీరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందద్భంగా దళిత బహుజన రాజ్యాధికార సమాక్య రాష్ట్ర కన్వీనర్ డా. గుడిపల్లిరవి మాట్లాడుతూ 1999 మే16న మారోజు వీరన్నను నరహంతక చంద్రబాబు ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో పట్టుకుపోయి కరీంనగర్ గట్ల నర్సింగాపూర్లో బూటకపు ఎన్ కౌంటర్ చేయడం చేశారని చెప్పారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు దాటి పోతున్నా, రాజ్యాంగం అమలు అయ్యి 76 సంవత్సరాలు గడిచిపోతున్నా, రాష్ట్రంలో దేశంలో మెంబర్, సర్పంచి కాని కులాలు, అసెంబ్లీ, పార్లమెంట్లో అడుగు పెట్టని కులాలు ఉన్నాయంటే ఈ దేశంలో స్వతంత్రం, అధికారం ఎవరికొచ్చినదో దళిత బహుజనలు అర్థం చేసుకోవాలని వాపోయారు.

# బాల్యవివాహం బతుకును ఆగం చేస్తుంది

## చిన్నారుల భవిష్యత్తును కాపాడడమే ప్రభుత్వం ,చట్టం ప్రధాన లక్ష్యం





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: మే 26 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామంలో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99రోజుల ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈరోజు గోదూర్ గ్రామ పంచాయతీ పరిధిలో బాల్యవివాహం బతుకు ఆగం అనే శీర్షిక తో అవగాహనా కార్యక్రమం జరిగింది గ్రామ సర్పంచ్ బండి రాజేష్ ఉప సర్పంచ్ ఓం కారి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ICDS సూపర్ వైజార్ టీ శోభా రాణి బాల్య వివాహ ల పై జరిగే అనర్ధాలపై , అవగాహనా కలిపించినయినది బాల్య వివాహ ల వలన పిల్లల చదువు ఆరోగ్యం భవిష్యత్తును దెబ్బతీస్థాయి చిన్న వయస్సు లో వివాహాలు జరగడం వలన మానసిక రుగ్మతలు , శారీరక ఇబ్బందులు , పుట్టబోయే పిల్లల వైకల్యాలు ఎదుర్కొనే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది బాల్య వివాహ నిరోధక చట్టమ్ ప్రకారం అమ్మాయి కి 18 సంవత్సరాలు అబ్బాయి కి 21 సంవత్సరాలు నిండక ముందే జరిగే వివాహాలు చట్ట విరుద్ధం ఇలాంటి వివాహాలు నిర్వహించిన అందుకు సహకరించిన చట్ట పరమైన చర్యలు తప్పవు, గ్రామం లో ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిసిన లేదా అనుమానం వచ్చి న వెంటనే చైల్డ్ లైన్ 1098 లేదా మహిళా హెల్ప్ లైన్ 181 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించ నైనది ,ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ ICDS సూపర్వైజర్ శోభారాణి అంగన్వాడీ టీచర్లు ,ఆయాలు హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ సౌమ్య, ఏఎన్ఎం,ఆశాలు ,గ్రామస్తులు కిషోర బాలికలు మహిళా సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు కాలిపోయిన ఈత తాటివనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.





జగిత్యాల రూరల్ అమృత్ తెలంగాణ మే 26: జగిత్యాల మండలం నర్సింగాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు కాలిపోయిన ఈత తాటివనాన్ని పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య,మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు, టీ పీ సి సి సెక్రటరీ బండ శంకర్,సర్పంచ్ వంశీ,మాజీ సర్పంచ్ మల్లారెడ్డి,జ్యోతి లక్ష్మణ్,కౌన్సిలర్ చాంద్ పాషా,అడువల జ్యోతి లక్ష్మణ్, ఎమ్మార్వో హకీమ్,అర్ ఐ భూమయ్యా,తిరుపతి గౌడ్ మల్లేశం గౌడ్,జయరాం సురేష్,కుడుకల లక్ష్మణ్,గిరి,శరత్ రావు,గౌడ సంఘం సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వన్యప్రాణులను సంహరించే వారిపై ఉక్కుపాదం.

**వన్యప్రాణులను సంహరించే వేటగాళ్ల పై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో తనిఖీలు.**
**జింక కొమ్ములు, వలలు, జింక చర్మం, నెమలి ఈకలు స్వాధీనం.**
**జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో 30 బృందాలచే వన్యప్రాణులను సంహరించే వారిపై తనిఖీలు.**
**వన్యప్రాణులను సంహరించే 6 గురు వేటగాళ్లపై కేసులు నమోదు.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

**నిందితుల వివరాలు**

1) ఆడే సునీల్, తలమడుగు.
2) సోలంకి దాసు, న్యూ కాలనీ, బోథ్.
3) రాథోడ్ గణేష్, న్యూ కాలనీ, బోథ్.
4) కనక సాగర్, నాగమల్యాల్, నేరడిగొండ.
5) శంకర్, కుంటాల, నేరడిగొండ.
6) మడావి శ్రీనివాస్, రోల్ మామడ, నేరడిగొండ.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలో వన్యప్రాణులను సంహరించే ముఠా ల ఆట కట్టించాలనే ఉద్దేశంతో జిల్లా.ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ జిల్లా వ్యాప్తంగా వన్యప్రాణులను సంహరించే వారిని పట్టుకోవడానికి జిల్లా వ్యాప్తంగా 30 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించగా, తలమడుగు పరిధిలో ఒకరిపై, నేరేడుగొండ పరిధిలో ముగ్గురిపై , బోథ్ పరిధిలో ఇద్దరిపై కేసులు నమోదు చేసి వారి వద్ద వన్యప్రాణులను సంహరించే వలలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా వన్యప్రాణులను ప్రతి ఒక్కరు సంరక్షిస్తూ ఉండాలని, వాటిని చంపడం, వేటాడడం చట్టరీత్యా నేరమని, వేటాడినా చంపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేరడిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు

నాగ మల్యాల గ్రామానికి చెందిన కనక సాగర్ ఇంట్లో 2 జింక కొమ్ములు, హెడ్లైట్, కరెంట్ వైరు. కుంటాల గ్రామానికి చెందిన శంకర్ వద్ద జింక కొమ్ముల, హెల్మెట్ లైటు. రోల్ మామల గ్రామానికి చెందిన మడవి శ్రీనివాస్ ఇంట్లో జింక చర్మం, నెమలి ఈకలు లభ్యమైనట్లు తెలిపారు.

తలమడుగు పరిధిలో ఆడే సునీల్ వద్ద లభించిన వాటి వివరాలు.

వన్య జింక కొమ్ములు

బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు

సోలంకి దాసు, రాథోడ్ గణేష్ ఇళ్లలో వేటకు ఉపయోగించే ఐదు వలలు.

ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో 6 కేసులు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. వన్యప్రాణులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు జరిగిన డయల్ 100 లేదా 8712659973 నెంబర్ కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని తెలిపారు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ నేరస్థులను పట్టుకోవడంలో కీలకపాత్ర సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# బడిబాటను విజయవంతం చేయండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

అమృత్ తెలంగాణమంచిర్యాల జిల్లా న్యూస్ మే 26, 2026: జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారంజిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య తో కలిసి అధికారులతో బడిబాట కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో అదనముగా 10 శాతం అడ్మిషన్లు పెంచేందుకు, వివిధ శాఖల జిల్లా అధికారులు బడిబాట కార్యక్రమంలో సహకరించాలని, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయిలో సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, స్వయం సహాయ గ్రూపులు, యూత్ సంఘాలు, పూర్వ విద్యార్థుల సహకారంతో కృషి చేయాలని సూచించారు. జిల్లాలో జీరో ఎన్రోల్మెంట్ స్కూల్స్ 34 ఉన్నాయని, వీలైనంత వరకు పున ప్రారంభించాలని తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో అడ్మిషన్స్ నాలుగు శాతం పెరిగాయని ఈ సంవత్సరం 10 శాతం పెంచేందుకు అందరు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మరుగుదొడ్లు లేని పాఠశాలలను గుర్తించి తక్షణమే ఏర్పాటుకు కావలసిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.ప్రస్తుతం జిల్లాలో 44 ప్రీ ప్రైమరీ పాఠశాలలు నడుస్తున్నాయని, వీటికి అదనంగా మరో 81 ప్రీ ప్రైమరీ పాఠశాలలు వచ్చే సంవత్సరం ప్రారంభం అవుతాయని తెలిపారు. పాఠశాల సౌకర్యాలను, 10వ తరగతిలో, ఇంటర్మీడియట్ లో విద్యార్థులు సాధించిన విజయాలను తల్లిదండ్రులకు తెలియజేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా సంక్షేమ అధికారి రచి?ఫ్ ఖాన్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి రాజేశ్వరి, షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి దుర్గాప్రసాద్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ లు ముత్యబోయిన భరత్, జంబోజు సత్తయ్య, కే. విజయలక్ష్మి, కుమ్మరి కృష్ణమూర్తి, అడిచర్ల రాజకుమార్, మండల విద్యాధికారులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా - ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేడు నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారు వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 16 మందికి రూ.5,34,800/- మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా నేరడిగొండ మండలానికి చెందిన సయ్యద్ రజిఒద్దీన్‌కు రూ.25,500/-, చొపడే శిల్పకు రూ.17,500/-, సింధం లక్ష్మీకి రూ.44,000/-, నజ్రిన్‌కు రూ.18,500/-, లక్కవతుల గంగమణికి రూ.41,500/-, అత్తం లక్ష్మీకి రూ.15,000/-, కైలాస బాయికి రూ.14,000/-, భూమగౌడ్‌కు రూ.45,500/-, కట్కం లక్ష్మీకి రూ.29,500/-, జ్ఞానేశ్వర్‌కు రూ.28,500/- చెక్కులు అందజేశారు అలాగే ఇచ్చోడ మండలానికి చెందిన మడవి శ్రీకాంత్‌కు రూ.40,000/-, మల్లేష్‌కు రూ.30,000/-,బోథ్ మండలానికి చెందిన సగ్గిడి రంజిత్‌కు రూ.60,000/-, బజార్ హత్నూర్ మండలానికి చెందిన దివ్య జ్యోతికి రూ.22,500/-, భీంపూర్ మండలానికి చెందిన రమేష్‌కు రూ.55,000/- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ పేద ప్రజలకు అత్యవసర సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో సిరికొండ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు బొడ్డు దత్తత్రి, కుమారి పాక్స్ చైర్మన్ మందుల రమేష్,బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఏలేటి మోహన్ రెడ్డి, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీరామోజీ నారాయణ, ఆత్రం నగేష్, మాజీ బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర కన్వీనర్ అనుపట్ల సంజీవ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, బ్లాక్ ఆత్మ డైరెక్టర్ అందు సింగ్,బోథ్ నియోజకవర్గ మాజీ అధికార ప్రతినిధి యండి సద్దాం,మండల ఎస్సీ సెల్ అధ్యకులు ఏరెకరీ ఆడేళ్ళ,చంద్ర విఠల్ తదితరులు పాల్గొన్నారు

# బోథ్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు, డైరెక్టర్లను సన్మానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ నేరడిగొండ మండలంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ని నూతన బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఏలేటి మోహన్ రెడ్డి మరియు డైరెక్టర్లు శ్రీరామోజీ నారాయణ, ఆత్రం నగేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కి, మాజీ ఎంపీ సోయం బాపురావు కి, ముఖ్యంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు బొడ్డు దత్తత్రి, కుమారి పాక్స్ చైర్మన్ మందుల రమేష్,మాజీ బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర కన్వీనర్ అనుపట్ల సంజీవ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, బ్లాక్ ఆత్మ డైరెక్టర్ అందు సింగ్,బోథ్ నియోజకవర్గ మాజీ అధికార ప్రతినిధి యండి సద్దాం,మండల ఎస్సీ సెల్ అధ్యకులు ఏరెకరీ ఆడేళ్ళ,చంద్ర విఠల్ తదితరులు పాల్గొన్నారు

# గోదావరి పుష్కరాల నిర్వహణకు సమాయత్తం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 26, 2026: 2027 గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సమాయత్తం అవుతుందని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. మంగళవారం సరస్వతి పుష్కరాల 6వ రోజు సందర్భంగా కాళేశ్వరం విచ్చేసిన మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, జగిత్యాల, పెద్దపల్లి కలెక్టర్లతో కలిసి మెగా విశ్రాంతి భవనంలో సమావేశం నిర్వహించారు. సరస్వతి ఆది, అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు కల్పించిన సౌకర్యాలను, మ్యూజియంను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాబోయే గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సుమారు 1 వేయి కోట్ల రూపాయల నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని, సరస్వతి పుష్కరాల సందర్భంగా ఎదురైన లోటుపాట్లను గుర్తించి, గోదావరి పుష్కరాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల జిల్లాల కలెక్టర్లతో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పారిశుధ్యం, త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, విద్యుత్ సరఫరా, వీఐపీ, వివిఐపిలు పర్యటనలకు ఏర్పాట్లు, ఇతర అంశాలపై జిల్లాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గోదావరి నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయం దర్శించుకుని హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్, నిర్మల్ జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వేంను కలిసిన మాజీ జెడ్పీ చైర్మన్



నర్సింహులపేట:అమృత్ తెలంగాణ: రాజ్యసభ సభ్యులుగా వేం నరేందర్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ వెరుగు సత్యనారాయణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఆయన రాజకీయంగా మరింత ఎదగాలని, కీలక పదవులు పొందాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం రాజకీయ అంశాలపై నరేందర్ రెడ్డితో సత్యనారాయణ గౌడ్ చర్చించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం...

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 26, 2026: బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో మహిళా సంక్షేమ వారోత్సవాలలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై డిసిపి భాస్కర్ తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మంచిర్యాల జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు. బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నాయని, చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు జరపడం చట్ట విరుద్ధమని తెలిపారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత సమాజంలో అవగాహన పెంపొందించి బాల్య వివాహాలను అరికట్టేందుకు బాధ్యతగా వ్యవహరించాలని, బాల్య వివాహాల నివారణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. బాల్య వివాహాల దుష్ప్రభావాలు, చట్టపరమైన, నివారణ చర్యలపై రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి ఎ సి పి లు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 26, 2026: వరి ధాన్యం కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియ సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట, దండేపల్లి మండలాలలో పర్యటించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంను సందర్శించి ధాన్యం దిగుమతి ప్రక్రియను పరిశీలించారు. దండేపల్లి మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్, రాధాకృష్ణ రైస్ మిల్ గోదాములను సందర్శించి లారీల ద్వారా తీసుకొచ్చిన ధాన్యం దిగుమతి పనులను పరిశీలించారు. ధాన్యం నిల్వ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులు, రైస్ మిల్ నిర్వాహకులకు సూచించారు. అనంతరం జన్నారం మండలంలోని సింగరాయిపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మణికంఠ రైస్ మిల్, గోదాములో ధాన్యం దిగుమతి ప్రక్రియను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని సక్రమంగా నిల్వ చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు కలగకుండా రవాణా, దిగుమతి ప్రక్రియలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దండేపల్లి గ్రామపంచాయతీలో ఆర్‌సెటి (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు నిర్వహిస్తున్న మగ్గం వర్క్ శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డీపీఎం, ఏపీఎం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలకు చెరువు మట్టి





నర్సింహులపేట :అమృత్ తెలంగాణ: అధికారుల అలసత్వం, పర్యవేక్షణ లోపం కారణంగా లక్షలాది రూపాయలు విలువ చేసే చెరువు మట్టి అక్రమంగా ఇటుక బట్టీలకు చేరుతుంది. మండలంలోని జయపురం శివారు అక్కిరాల చెరువు నుండి కౌసల్యదేవిపల్లి బ్రిడ్జి పక్కన ఇటుక బట్టీలకు, నర్సింహులపేట శివారు పెద్ద చెరువు నుండి పెద్దనాగారం స్టేజీ వద్ద ఉన్న ఇటుక బట్టీలకు రాత్రి వేళల్లో పొక్లెయిన్లతో తవ్వి దర్జా తరలిస్తున్నారు. ఆదివారం రాత్రి చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెరువు మట్టిని అక్రమంగా ఇటుక బట్టీలకు తరలిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. కొన్నేళు ్గా వేసవికాలంలో వేలాది ట్రిప్పుల చెరువు మట్టిని అడ్డూ అదుపు లేకుండా చాటుమాటుగా ట్రాక్టర్ల ద్వారా బట్టీలకు తరలిస్తున్నారు. ఇదంతా అధికారులకు తెలిసే జరుగుతోందని ఆరోపిస్తున్నారు. కొన్నేళ్లుగా ఈ తతంగం జరుగుతున్నా స్థానిక అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంపై గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా అక్రమార్కులను వదిలివేస్తుండటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం వేలాది రూపాయలు పెట్టి ఇటుకలు కొనుగోలు చేస్తున్నామని, గ్రామంలో చెరువు మట్టి ఉచితంగా తరలించడం ఏంటని ప్రజలు ప్రశ్నించారు. ఇప్పటివరకు సుమారు తరలిపోయిన సుమారు 500 ట్రిప్పులు మట్టి తరలిపోయినట్టు సమాచారం.

అధికారులు మామూళ్లు అందుతుండటం వల్లే చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఇరిగేషన్ అధికారులు స్పందించి చెరువు మట్టి అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇదే విషయంపై డిఈ రాజ్ కుమార్ ను వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# హిట్ బ్యూటీ నడుము నాభి అందాలతో మతి పోగొడుతోంది బాబోయ్



ఇచట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన అందాల ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి 2022 లో హిట్ 2 తో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం తమిళ సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు తెలుగు లో మరిన్ని సినిమాలు చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ అందాల ముద్దుగుమ్మ 2018 సంవత్సరంలో ఫెమినా మిస్ ఇండియా గా ఎంపిక అయిన విషయం తెల్సిందే. అందాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు ఎక్కువ శాతం హీరోయిన్స్ గా రాణించలేకపోయారు. కొద్ది మంది మాత్రమే బాలీవుడ్ లో సెటిల్ అయ్యారు. ఇప్పుడు వారిలో మీనాక్షి చౌదరి కూడా నిలిచింది. మీనాక్షి చౌదరి సినిమాల్లో అందాల విందు చేసినా చేయకున్నా సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో అందాల విందు చేస్తూ ఉంటుంది. క్లీ వేజ్ షో మొదలుకుని థైస్ ఎక్స్ పోజ్ చేస్తూ నడుము నాభి అందాలను చూపించే వరకు అన్ని విషయాల్లో కూడా ఆమె ముందు ఉంటుంది అంటూ గత ఫొటోలు చూస్తే అర్థం అవుతుంది. తాజాగా మరోసారి మీనాక్షి ఈ ఫొటోలో నడుము నాభి అందాన్ని చూపిస్తూ కుర్రకారును రెచ్చగొడుతోంది. ఇక ఈ అమ్మడి యొక్క క్లీ వేజ్ షో కు మతిపోయినంత పని అవుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ స్థాయిలో అందాల విందు చేస్తే బాలీవుడ్ లో భవిష్యత్తులో చక్రం తిప్పడం ఖాయం అంటూ మీనాక్షి చౌదరి గురించి నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తమన్నాని ఇంకా వదలట్లేదు..!



బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫాం కొనసాగిస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. అమ్మడు ఇప్పటికి కూడా వరుస సినిమాలు చేస్తూ ఫ్యాన్స్ ని అలరిస్తుంది. త్వరలో ఓదెల 2 తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తమన్నా అటు బాలీవుడ్ లో కూడా అవకాశాలు అందుకుంటుంది. లేటెస్ట్ గా అమ్మడు బీ టౌన్ క్రేజీ సీక్వల్ లో స్పెషల్ సాంగ్ ఆఫర్ అందుకుందని టాక్. బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. డబ్బు తీసుకుని డేట్స్ ఇవ్వలేదంటూ హీరోపై నిర్మాణ సంస్థ ఫైర్ సౌత్ లో కూడా తమన్నా చాలా స్పెషల్ సాంగ్స్ చేసింది. స్టార్ హీరోయిన్ గా ఉంటూ ఐటం సాంగ్స్ చేసిన హీరోయిన్స్ లో తమన్నా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంది. అదే విధంగా ఇప్పటికీ బాలీవుడ్ లో తమన్నా స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. అజయ్ దేవగన్ రైడ్ 2లో తమన్నా సాంగ్ స్పెషల్ ఎట్రాక్షన్ కాబోతుందని తెలుస్తుంది. ఐతే సినిమాలో ఈ సాంగ్ ను విజయ్ గంగూలి కంపోజ్ చేసినట్టు తెలుస్తుంది. తమన్నా చివరగా బాలీవుడ్ లో స్త్రీ 2 లో స్పెషల్ సాంగ్ చేసింది. రైడ్ 2 లో మరోసారి అమ్మడు తన సాంగ్ తో సర్ ప్రైజ్ చేయనుంది. రైడ్ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఆ సినిమా సీక్వె తో మరో క్రేజీ అటెంప్ట్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాను రాజ్ కుమార్ గుప్తా డైరెక్ట్ చేశారు. సినిమా మే 1న రిలీజ్ ప్లాన్ చేశారు. రైడ్ సినిమాను తెలుగులో రవితేజ మిస్టర్ బచ్చన్ గా రీమేక్ చేశాడు. కానీ ఆ సినిమా తెలుగు ఆడియన్స్ ని మెప్పించలేకపోయింది. ఐతే రైడ్ 2 సినిమాను తెలుగులో రీమేక్ చేసే ఛాన్స్ లు ఉన్నాయా అంటే కష్టమే అన్నట్టు పరిస్థుతులు కనబడుతున్నాయి. ఐతే రిలీజ్ తర్వాత నిజంగానే పాయింట్ బాగుంటే సినిమా చేసే ఛాన్స్ లు ఉండొచ్చు. ఇక కెరీర్ పరంగా తమన్నా మాత్రం వచ్చిన ఏ చిన్న ఛాన్స్ ని వదలట్లేదు. ఐతే కెరీర్ ఇలా ఉంటే అమ్మడు పర్సనల్ లైఫ్ లో రియల్ జోడీని ఫిక్స్ చేసుకుందని వార్తలు రాగా.. మళ్లీ వారి మధ్య దూరం పెరిగిందని టాక్. ఏది ఏమైనా 20 ఏళ్లుగా నటిగా తనను తాను ప్రూవ్ చేసుకుంటూ సక్సెస్ ఫుల్ కెరీర్ సాగిస్తుంది తమన్నా.

# సెల్ఫీ క్వీన్ ఊర్వశి భంగిమ కిల్లింగ్



ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. నిరంతరం ఏదో ఒక ప్రత్యేక విషయంతో ఊర్వశి వార్తల్లో నిలుస్తోంది. ఇంతకుముందు వివాదాస్పద వ్యాఖ్యలతో లేదా ఐటమ్ నంబర్లతో వెబ్ లో చర్చగా మారింది. ఇటీవల వరుస ఫోటోషూట్లతో చర్చల్లోకొస్తోంది. తాజాగా ఊర్వశి రౌతేలా తన బిజీ షెడ్యూల్ నుండి కొంత సమయం తీసుకుని పేదలకు ఆహారం అందించే ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. ఆకలితో ఉన్నవారికి జిలేబీ వడ్డిస్తున్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది. ఊర్వశి భారీ సంఖ్యలో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసింది. ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. ఊర్వశి నాభి అందాలను ఆవిష్కరించిన తీరు ఆకట్టుకోగా పలుచోట్ల ముత్యాలతో అలంకరణ మతులు చెడగొట్టింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. డాకు మహారాజ్ విజయంతో ఊర్వశి ప్రస్తుతం మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ వెల్కమ్ 3 తో బిజీగా ఉంది. అహ్మద్ ఖాన్ దర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో అక్షయ్ కుమార్, రవీనా టాండన్, దిశా పటాని, సునీల్ శెట్టి, లారా దత్తా, బాబీ డియోల్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, పరేష్ రావల్, అర్షద్ వార్సీ, రాజ్‌పాల్ యాదవ్, జానీ లివర్, శ్రేయాస్ తల్పాడే, తుషార్ కపూర్ తదితరులు నటిస్తున్నారు. ఈ సిరీస్ లో మొదటి చిత్రం దీని తర్వాత 2015లో వెల్కమ్ బ్యాక్ వచ్చింది. దీనితో పాటు ఊర్వశి వివేక్ చౌహాన్ నటించనుంది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# దేవకన్యలా.. మిత్రవిందగా.. బేబీ లుక్కు అదిరింది..



! అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ బేబీతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకున్న భామ వైష్ణవి చైతన్య. అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. ఐతే సెకండ్ మూవీగా చేసిన లవ్ మీ సినిమా మాత్రం ఫెయిల్ అయ్యింది. అయినా సరే అమ్మడు ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ తో జాక్ సినిమా చేస్తుంది వైష్ణవి చైతన్య. ఆ సినిమాలో సిద్ధు తో మంచి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా సినిమా చేస్తున్నట్టుగా ఉంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కాబట్టి వైష్ణవి చైతన్య లక్కీగా ఫీల్ అవుతుంది. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో అలరిస్తుంది వైష్ణవి చైతన్య. రకరకాల ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు దేవకన్యగా మారి ఫోటో షూట్ చేసింది. పండగ వైబ్ ని మరింత పెంచేలా వైష్ణవి లుక్ ఉంది. ముఖ్యంగా ఒక మహారాణి లుక్ తో కనిపిస్తుంది వైష్ణవి చైతన్య. ఈ ఫోటోలు చూసిన చాలామంది మగధీరలో మిత్రవిందకు ఏమాత్రం తీసిపోదనేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నిజమే అమ్మడి ఫోటో షూట్ ప్లానింగ్స్ ఎవరు ఇస్తున్నారో కానీ యువరాణి గెటప్ లో వైష్ణవి నిజంగానే దేవకన్యలానే కనిపిస్తుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com